ప్రజాశక్తి

సోమవారం 15 ఏప్రిల్ 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి





వామపక్ష, లౌకిక అభ్యర్థులను గెలిపించుకుందాం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో "ఇండియా" వేదిక వామపక్ష లౌకిక అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమిష్టిగా పనిచేద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వీకే హాల్‌లో ఎన్నికల సభ నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు అధ్యక్షత వహించిన సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ హాజరై మాట్లాడారు. పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు, ధరల నియంత్రణ, అవినీతి అరికట్టడం లాంటి ఏ హామీ అమలు కాలేదన్నారు. అన్ని రకాల సరుకుల ధరలు భారీగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం వేసిందని విమర్శించారు. ఎన్నికలు జరుగుతున్న క్రమంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.100 తగ్గించి మరో మోసానికి



ఇండియా వేదిక అభ్యర్థులకు మద్దతుగా సంఘీభావం వ్యక్తం చేస్తున్న నాయకులు

సిద్ధమయిందన్నారు. బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొటిన వారు బిజెపిలో చేరి పెద్ద మనుషులు గా చెలామణి అవుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి వారి నుండి ఎన్నికల బాండ్ల రూపంలో వేల కోట్ల రూపాయల విరాళాలు పొందిన బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. పౌరసత్వ చట్టం పేరుతో మత విభజన తెచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా తీరని ద్రోహం

మిగతా 3లో



బహిరంగ సభలో మాట్లాడుతున్న సినీనటులు బాలకృష్ణ

వైసిపి పాలనలో సర్వం నిర్వీర్యం

సైకిల్ రావాలి యాత్రలో సినీనటులు బాలకృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి పాలనలో అన్నీ నిర్వీర్యం అయ్యాయని సినీ నటుడు, హిందూపురం తాజా, మాజీ ఎమ్మెల్యే బాలకృష్ణ విమర్శించారు. 'సైకిల్ రావాలి' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం అనంతపురం జిల్లాలో జరిగింది. శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలోని కల్లూరులోనూ, అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌నూ బహిరంగ సభ జరిగింది. ఈ రెండు సభల్లోనూ ప్రజలను ఉద్దేశించి బాలకృష్ణ ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు. మాట తప్పనంటూనే మంట పెట్టేశాడని ఎద్దేవా చేశారు. అదే విధంగా మడమ తిప్పనంటూనే మెడలు విరిచేశాడన్నారు. నవరత్నాల పేరుతో నవ నాడుల నుంచి రక్తాన్ని పీలుస్తున్నాడని ఆరోపించారు. మూడు రాజధానులంటూ దిక్కులేని రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపుతున్నాడని మండిపడ్డారు. దళితులపైనా దాడులు పెరిగాయని విమర్శించారు. ఒక ఎమ్మెల్సీ ఏకంగా దళిత యువకుడిని హత్య చేసి శవాన్ని డోర్ డెలివరీ చేసాడని ఆరోపించారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని అన్నారు. ముందు నుంచి దళిత, బడుగు

మిగతా 3లో



మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ఔను.. వారిద్దరూ కలిసి పోయారు..!

- ◆ అనంత టిడిపిలో కీలక పరిణామం
- ◆ ప్రభాకర్ చౌదరిని కలిసిన దగ్గుపాటి ప్రసాద్
- ◆ కలిసి పని చేసి టిడిపి జెండాను ఎగురవేద్దామని నిర్ణయం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే టికెట్ తనకు రాలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆదివారం కలిసి మద్దతు కోరారు. ఆదివారం చౌదరి నివాసంలో దగ్గుపాటి ప్రసాద్‌తో పాటు టిడిపి సీనియర్ నాయకుడు అనంతయ్య, ఎమ్మెల్యే రాంగోపాల్‌రెడ్డి, కలిసి పార్టీ గెలుపు చూడాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని కోరారు. చౌదరి కుమారుడు మధుకర్ చౌదరితో కూడా నేతలు మాట్లాడి పార్టీ కోసం సమిష్టిగా పని చేద్దామని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ప్రభాకర్ చౌదరి అధినేతను కలిసిన నేపథ్యంలో తనకు భరోసా ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తనకు టికెట్ ఇస్తారని తాను, కార్యకర్తలు ఆశించారని తెలిపారు. టికెట్ రాలేదన్న ఆవేదనతో

మతోన్మాదశక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : సిపిఎం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు జయంతి వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వికె మెమోరియల్ హాల్ అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. 400 స్థానాలు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని బిజెపి నేతలు పలకడం అంబేద్కర్ ఆశయానికి భారత ప్రజల ఆత్మకు తీరని ద్రోహం అన్నారు. దళితులు, మహిళలు, అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నికలను ఉపయోగించుకుని ఈ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కుల నిర్మూలన కోసం చేసే పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, వి.సావిత్రి, వెంకటనారాయణ, ముత్తుజా, జీవా, వెంకటేష్, ప్రసాద్, ఇర్ఫాన్, మనోహర్ పాల్గొన్నారు.

హిందూపురం : మతోన్మాదశక్తుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పిలుపు నిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని కెవిపిఎస్ ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం, కెవిపిఎస్ నాయకులు పట్టణంలోని మేళాపురం సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇంతియాజ్ మాట్లాడుతు దేశానికి దశ దిశ నిర్దేశించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, లౌకికదేశంగా కొనసాగుతున్నదని అన్నారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నదని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ప్రస్తుతం దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్నికలు జరగబోతున్నాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నెరవేరాలంటే ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు దాన్ని బలపరుస్తున్న వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడమే ఆయనకు నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి. రమణ, సిఐటియు నాయకులు సాంబ, రాయుడు, నారాయణ, నరసింహా, విమలమ్మ, నసీం, దాస్, లక్ష్మీదేవి, అమ్మ, గోపాలకృష్ణ, ఆదిలక్ష్మమ్మ, శశికళమ్మ, జ్యోతమ్మ, రాజప్ప, రామంజప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.



అనంతపురంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రాంభూపాల్, తదితరులు



హిందూపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, కెవిపిఎస్ నాయకులు, తదితరులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

అనంతపురం : నగరంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన అగ్నిమాపక వారోత్సవాలను జిల్లా జడ్జి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక శాఖ రూపొందించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాలు, అగ్ని ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను జడ్జి వివరించారు. తర్వాత అగ్నిమాపక సిబ్బంది పలు అగ్నిమాపక పరికరాలు ఉపయోగించి విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అధికారి కె.పి లింగమయ్య, ప్రజలు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

పుట్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలుగ్రామాల్లో బిఎస్ఎఫ్ బలగాలతో ఆదివారం కవాతు నిర్వహించారు. మండలంలోని ఎల్లుట్ల, మడుగుపల్లి, గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల గ్రామాల్లో కవాతు సాగింది. ఈ సందర్భంగా రాబోవు ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలకృష్ణ యాత్రకు తరలిన టిడిపి నాయకులు

పుట్లూరు : బాలకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన స్వర్ణాంధ్ర సాధికారక బస్సుయాత్రకు మండలం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారీగా తరలివెళ్లారు. దాదాపు 75 వాహనాల్లో నియోజకవర్గంలోని కల్లూరుకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో చవ్వా కులశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, వాసురెడ్డి, శివారెడ్డి, సురేంద్ర, రామచంద్రనాయుడు, రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాస్‌నాయుడు, జయచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, పుట్లూరు శివారెడ్డి, రామమునిరెడ్డి, నాగలింగేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రామానాయుడు, నాగరాజు, గోవర్ధనరాజు, నాగేశ్వర్‌రెడ్డి, హరి తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు

వజ్రకరూరు : ఉరవకొండ మండలంలోని పెన్నఅహోబిలం పరిసరాల్లో మృతిచెందిన గుర్తుతెలియని మృతదేహానికి ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆపద్బాంధవ ట్రస్టు బృందం, పోలీసులు, గ్రామ పంచాయతీ కార్మికులు కలిసి వెలిగొండ రోడ్డు వద్ద ఉన్న హిందూ శ్మశాన వాటికలో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు వేల్పుల మురళి, నూర్‌బాషా, భీమేష్, అశోక్, రమేష్, నవీన్, పోలీస్ సిబ్బంది సోము, శేఖర్, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

డ్రామాలు ఆడే చరిత్ర వైసిపిదే..

పుట్లూరు : డ్రామాలు ఆడి అధికారంలోకి వచ్చే చరిత్ర వైసిపిదే అని టిడిపి మండల నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఎం.వీరాంజనేయులు చంద్రబాబును విమర్శించే స్థాయి లేదన్నారు. టిడిపిని భూస్థాపితం చేస్తామని చెబుతున్న వైసిపి నాయకులు డ్రామాలు ఆడటం మానుకోవాలన్నారు. 2019లో కోడికత్తి డ్రామా, వివేకానందరెడ్డి కేసులో నారావారి రక్త చరిత్ర అంటూ డ్రామాలు ఆడి అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు కొత్తగా రాళ్లదాడి డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ డ్రామాలు ఆడటం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వాసురెడ్డి, శివారెడ్డి, సురేంద్ర, రామచంద్రనాయుడు, రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాస్‌నాయుడు, జయచంద్రరెడ్డి, సాంబశివారెడ్డి, పుట్లూరు శివారెడ్డి, రామమునిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రామానాయుడు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు



పార్టీలోకి చేరిన వారితో టిడిపి నాయకులు

మండల పరిధిలోని పంపనూరు తండాకు చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపి మండల ఇన్‌ఛార్జి ధర్మవరపు బాలాజీ, మాజీమంత్రి పరిటాల సునీతమ్మ చిన్న కుమారుడు పరిటాల సిద్ధార్థ ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసిపీ పాలనతోపాటు స్థానిక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పని తీరు నచ్చకనే టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, మాజీ సర్పంచి గడిపూటి నారాయణస్వామి, మాజీ డీలర్ వెంకటేష్‌నాయక్, సర్పంచి బాలానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో 'అనంత' నుంచి ముగ్గురికి చోటు

ప్రజాశక్తి-అనంతపురం



నూతన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న సిరుగుప్ప వెంకటేష్, సురేష్‌కుమార్‌రెడ్డి

రాష్ట్ర ఎరువులు, పురుగు మందులు, విత్తన డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో జిల్లా నుంచి ముగ్గురికి చోటు లభించింది. రాష్ట్ర అధ్యక్షుడిగా వి.వి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.అశోక్ ఆనంద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు నూతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి సిరుగుప్ప వెంకటేష్, ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి, పి.సుబ్రమణ్యం, సి.కె.రవి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సిరుగుప్ప వెంకటేష్, ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఎరువులు, పురుగు మందులు, విత్తన డీలర్లు అనంతపురం అగ్రి అసోసియేషన్ సభ్యులందరికీ 2027 వరకూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

పామిడి : పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిఐ రాజశేఖర్ రెడ్డి, రావూరి గుణశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి లయన్స్ క్లబ్ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వడదెబ్బపై డాక్టర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి, ఆయూష్ ప్రభుత్వ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాడు తిరుపతినాయుడు, లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, డాక్టర్ మురళీకృష్ణ, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా చైర్‌పర్సన్ పిసే జయరామ్‌రావు, క్లబ్ కార్యదర్శి రఘువీర్, కోశాధికారి షేక్షావలి పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-వజ్రకరూరు



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పిఒలు, ఎపిఒలు, సెక్టార్, రూట్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సూచించారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలోని కరిబసవస్వామి ఉన్నత పాఠశాలలో సాధారణ ఎన్నికలపై పిఒలు, ఎపిఒలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమన్నారు. ఎన్నికల్లో పిఒలు, ఎపిఒల పాత్ర ఎంతో కీలకమన్నారు. శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకోవాలన్నారు. ఎలాంటి పొరబాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని సూచించారు. అనంతరం కరిబసవస్వామి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌ని సబ్మిట్ చేసిన తర్వాత ఫామ్-12బి మీరు ఏ విధంగా పరిశీలన చేస్తారనేది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇఆర్ఒ శిరీషా, ఎంపిడిఒ అమృత్‌రాజ్, తహశీల్దార్లు శ్రీనివాసులు, రత్నరాధిక, మహమ్మద్ రఫీ, పిఒలు, ఎపిఒలు,సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆకుల రఘురామయ్యకు 'ఫెర్రర్' పురస్కారం

ప్రజాశక్తి-నార్పల



పురస్కారం అందుకుంటున్న ఆకుల రఘురామయ్య

శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘం, దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బహుజన కవుల జాతరలో ఆకుల రామయ్య 'ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్' స్మారక పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం మడకశిరలోని అంబేద్కర్ సర్కిల్‌లో బహుజన కవుల జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబూ జగ్జీవన్‌రామ్, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వంటి మహనీయుల జయంతులను పురస్కరించుకుని అంబేద్కరిజం, దళిత బహుజనతత్వం అంశాలపై జాతీయస్థాయి కవితల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల రఘురామయ్యకు ప్రశంసాపత్రం, జ్ఞాపిక, నగదు పురస్కారంతోపాటు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్మారక పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేళవాయి గోవిందరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిల్లి జయచంద్ర, సంఘం అధ్యక్షులు జాబిల్లి చాంద్‌బాషా, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎం.ఆర్ హనుమంతు, డాక్టర్ శివన్న, ఉమర్ ఫరూక్‌ఖాన్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడి అమానుషం

ప్రజాశక్తి-తాడిపత్రి



తాడిపత్రిలో సిఐకి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్ఆర్ఎస్‌యు నాయకులు

సిఎం జగన్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వైసిపి స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె వినోద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులు, రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ప్రజలకు మేలు చేసి ప్రజాదరణ పొందాలేగాని, దాడులకు పాల్పడితే ప్రజాదరణ పొందలేరని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ఎస్‌యు నాయకులు భూపాల్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, ప్రవీణ్, ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : సిఎం జగన్‌పై దాడి పిరికిపంద చర్య అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. మేమంత సిద్ధం యాత్రలో జగన్‌కు లభిస్తున్న ఆదరాభిమానాలను చూసి ఓర్వలేని టిడిపి నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి చర్యలను ప్రతిఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు.

రాయదుర్గం రూరల్ : ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడి అప్రజాస్వామ్యమికని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. దాడిని నిరసిస్తూ ఆదివారం పట్టణంలోని మొల్కల్మూరు రోడ్డు నుంచి వినాయక సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య అని వైసిపి నాయకులు అన్నారు. ఆదివారం విడపనకల్ మండల కేంద్రంలో విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భర్త, వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్ ఉపసర్పంచి ఓబుళమ్మ, సొసైటీ ఛైర్మన్ శ్రీరాములు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, యువజన విభాగం మండల అధ్యక్షులు దేశాయి సిద్ధార్థ, హావళిగి సర్పంచి రఘురాం, నాయకులు గిరిబాబు, డిష్ వెంకటేష్, రియాజ్, ఎరిస్వామి, కొత్తకోట హనుమంతు, పాల్తూరు నాగరాజు, విడపనకల్ సచివాలయ కన్వీనర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

సిఎంపై జరిగిన దాడిపై లోతైన దర్యాప్తు చేపట్టాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు ఏనాడూ అభివృద్ధిని నమ్ముకుని రాజకీయాలు చేయలేదన్నారు. హింస, కుట్రలు, కుతంత్రాలను మాత్రమే నమ్ముకుని పిరికిపంద రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. ప్రజల మనస్సు గెలవలేని చంద్రబాబు హత్యారాజకీయాలకు తెరలేపాడన్నారు. వెంటనే కుట్రపై లోతైన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చిలమత్తూరులో వైసిపికి షాక్...

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి:- చిలమత్తూరు

హిందూపురంలో వైసిపి అసంతృప్త నాయకులు ఒక్కొక్కరిగా పార్టీని విడుస్తున్నారు. మహ్మద్ ఇక్బాల్ రాజీనామా తర్వాత ఆయన వర్గం నాయకులు ప్రజాప్రతినిధులు ఎప్పుడు ఎవరు పార్టీని వీడుతారో తెలియక అభ్యర్థి దీపిక వర్గం తలలు పట్టుకుంటోంది. ముందస్తు సమాచారం ఏ మాత్రం లేకుండానే ఒక్కొక్కరు తమకు పార్టీ లో ప్రాదాన్యత ఇవ్వడం లేదని టిడిపిలో చేరతుండటం వైసిపికి గట్టి షాక్‌గా చెప్పవచ్చు. ఆదివారం వైసిపి జడ్పిటిసి గొల్ల అనుష, ఆమె మామ నాగరాజు యాదవ్ అనుచర గణం సుమారు 500 మందితో నందమూరి బాలక్రిష్ణ సతీమణి సమక్షంలో జడ్పిటిసి స్వగృహంలో టిడిపిలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపి పార్టీతోనే నియోజకవర్గం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎంపిపి ఒంటెద్దు పోకడ వల్ల వైసిపిలో నిరంకుశత్వం తారాస్థాయికి చేరిందని విమర్శించారు. ప్రెస్ మీట్ లు పెట్టి తమపై అబాండాలు వేస్తున్నారని అన్నారు. టఈ సారి బాలయ్యను అత్యదిక మెజారిటీలో గెలిపించి బీసిల సత్తా చూపుతామని అన్నారు. చిలమత్తూరు-3 ఎంపిటీసి నాగమణి,మరసలపల్లి ఎంపిటీసి లక్ష్మిదేవి, చిలమత్తూరు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు వడ్డి ఆశ్వర్థప్ప, అరుణ, కేశవ, మనోహర్, షామీర్, నరసింహారెడ్డి, నాయకులు నాగరాజు స్వామి, చౌడప్ప, కొండప్ప, జిక్రియ, వెంకటరామప్ప, భరత్, నంజుడప్ప, లక్ష్మిపతి తదితరులు టిడిపిలో చేరారు.

నియోజక వర్గ అభివృద్ధికి బాలయ్య చేసింది శూన్యం : వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలయ్య నియోజక అభివృద్ధికి చేసింది శూన్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక విమర్శించారు. ఆదివారం హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూరు, తుంగేపల్లి, హనుమేపల్లి, దేవరపల్లి గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా దీపిక ఇంటింటికి వెళ్లి తనతో పాటు ఎంపి అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి లలితా రాము, రూరల్ మండల కన్వీనర్ రాము, జడ్పిటిసి నాగభూషణప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గిరి, రూరల్ జెసిఎస్ కన్వీనర్ బాబు రెడ్డి, వైస్ సర్పంచ్ హరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వస్తువుల గోదాములో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని గుత్తిరోడ్డులోని ఒక ఎలక్ట్రానిక్ గోదాములో ఆదివారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. లక్షల రూపాయల్లో ఆస్తినష్టం జరిగి ఉండవచ్చునని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గుత్తిరోడ్డులోనున్న హనుమాన్ గోదాములో ఉదయం 11.30 గంటలకు మంటలు వ్యాపించాయి. దీన్ని గమినంచిన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే ఫైరింజన్లు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. గోదాము వద్దకు చేరుకోవడానికి మార్గం కూడా సక్రమంగా లేకపోవడంతో అక్కడికి చేరుకోవడానికి ఫైరింజన్ సిబ్బంది శ్రమించాల్సి వచ్చింది. రెండు ఫైరింజన్ల ద్వారా ఎట్టకేలకు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఘటనా స్థలాన్ని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గోదాముకు ఎటువంటి అనుమతుల్లేవని చెప్పారు. ఈ గోదాములో ఎసిలు, ఫ్రిడ్జిలు, ఎయిర్‌కూలర్లు ఉన్నట్టుగా తెలుస్తోందన్నారు. ప్రమాదం ఎంత జరిగింది. నష్టం ఎంత మేరకు ఉంటుందన్నది దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రికార్డులను పరిశీలించి నష్టం అంచనాలు తెలుస్తామని చెప్పారు. అయితే భారీగా నష్టం జరిగి ఉంటుందని భావిస్తున్నామన్నారు.షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా లేక మరో కారణం చేత ఈ ప్రమాదం జరిగిందా అన్నది దర్యాప్తులో తేలుతుందని స్పష్టం చేశారు.

ట్రాక్టర్ చోరీ.. స్పందించని పోలీసులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ దొంగలించారని, ట్రాక్టర్ ఆచూకీ తెలపాలని రైతు రవినాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పెడపల్లి గ్రామంలో మార్చి 31వ తేదీ రాత్రి 11:30 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను తీసుకెళ్లడం సరోజమ్మ హోటల్ వద్ద ఉన్న సిసి పుటేజీలో తేటతెల్లమైందన్నారు. ఈ నెల 2వ తేదీ పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సిసి పుటేజీ విషయం పోలీసులకు తెలిపినా కనీస స్పందన లేదని వాపోయాడు. తాము కూడా అనుమానం ఉన్న చోట్ల వెతికినా ఫలితం లేదన్నాడు. రూ. 3 లక్షలకు కొనుగోలు చేసి కొత్త ట్రాలీ బిగించి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ట్రాక్టర్‌ను దొంగలించడంతో వ్యవసాయం చేయలేకపోతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు స్పందించి సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి ట్రాక్టర్‌ను కనిపెట్టాలని బాధిత రైతు కోరుతున్నాడు.

క్రైం కార్నర్

రైలు నుంచి కింద పడి వ్యక్తి మృతి

గుత్తి : మండలంలోని జక్కలచెరువు గ్రామ సమీపంలో శనివారం రాత్రి రైలులో నుంచి కింద పడి వ్యక్తి మృతిచెందాడు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని శ్రీరాముల వీధికి చెందిన మచ్చా శ్రీనివాసులు (52) భిక్షాటన చేసి జీవనం కొనసాగించేవాడు. ఈక్రమంలో గుంతకల్లు నుంచి తాడిపత్రికి రైలులో వెళ్తుండగా జక్కలచెరువు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు భోగి డోర్ వద్ద ఉన్న అతను ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని జీఆర్పీ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నాటుసారా స్థావరంపై దాడులు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు కంబదూరు పోలీసులు గుద్దెల గ్రామ పొలాల్లో ఉన్న నాటుసారా తయారీ స్థావరంపై ఆదివారం దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా 500 లీటర్ల సారాఊట ధ్వంసం చేసి 28 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఒకర్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో చేలరేగిన మంటలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని తేరుబజారులో ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆదివారం మద్యాహ్నం ఉన్నఫలంగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో సమీపంలో జన సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సరఫరా ఆపించడంతో మంటలు అదుపులోకి వచ్చాయి.

మొదటి పేజి తరువాయి

వామపక్ష , లౌకిక అభ్యర్థులను గెలిపించుకుందాం..

చేసిందన్నారు. ఐదు సంవత్సరాలు కేంద్ర బిజెపి తెచ్చిన అనేక వినాశకర బిల్లులకు వైసిపి మద్దతు ఇచ్చిందన్నారు. ఎక్కువ మంది ఎంపీలు వున్నా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులను సాధించలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బిజెపితో స్నేహం చేసి విడిపోయి దానిని విమర్శించిన టిడిపి జనసేన పార్టీలు ఇప్పుడు నేరుగా ఎన్డీఏ కూటమిలో చేరి ఆంధ్రప్రదేశ్‌కు మరింత ద్రోహం చేయడానికి సిద్ధమయ్యాయని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో వైసీపీకి, ఎన్డీఏ కూటమి



సభకు హాజరైన నాయకులు, మహిళలు, ప్రజలు

ప్రత్యామ్నాయం కాదని "ఇండియా" వేదిక అభ్యర్థులను బలపరచడం ద్వారా బిజెపి దాని పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా సమాజ సేవలో కార్మిక, ప్రజా, రైతాంగం, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యమాల్లో పని చేస్తూ వచ్చానని తెలిపారు. ఇండియా వేదికలో భాగంగా తనకు ఎమ్మెల్యే సీటు వచ్చిందని ప్రజలందరూ కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి, వైసిపి రెండూ మోదీకి మోకరిల్లే పార్టీలే అన్నారు. దేశానికి రాష్ట్రానికి ప్రత్యామ్నాయం ఇండియా వేదిక ప్రత్యామ్నాయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిస్థితుల్లో వైసీపీకి, ఎన్డీఏ కూటమి ప్రత్యామ్నాయం కాదని "ఇండియా" వేదిక అభ్యర్థులను బలపరచడం ద్వారా బిజెపి దాని పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు ముష్కిన్, వెంకటనారాయణ, నగర నాయకులు ప్రకాష్, వలి, శ్రీనివాసులు, ముత్తుజా, గోపాల్, ఇర్ఫాన్, బాబు, మసూద్, మనోహర్, ఎంపీటీసీ రమీజా, బాబు, లక్ష్మినారాయణ, ప్రసాద్, రాజు, జీవా, వెంకటేష్, సురేంద్ర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో సర్వం నిర్వీర్యం

బలహీనవర్గాలకు అండగా నిలుస్తోంది టిడిపినే అని తెలిపారు. ఈ ఐదేళ్లలో ఈ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. గార్లదిన్నెలోనున్న మిడ్‌పెన్నార్ డ్యామ్ గేట్ల మరమ్మతులు కూడా చేయలేదన్నారు. అదే విధంగా మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ ఆధునీకరణ ఆగిపోయిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వీటన్నింటినీ సరిచేసి చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని హామీనిచ్చారు. రాయలసీమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ముస్లిములకు రిజర్వేషన్లు తొలగిస్తారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. ముస్లిములకు పూర్తి స్థాయిలో అండగా టిడిపి ఉంటుందని పేర్కొన్నారు. సైకిల్ రావాలి పేరుతో బాలకృష్ణ చేపట్టిన యాత్ర ఆదివారంతో రెండు రోజుల ఉమ్మడి అనంతపురం జిల్లా యాత్ర ముగిసింది. నేడు కర్నూలు జిల్లాలోకి యాత్ర ప్రవేశించనుంది. ఈ కార్యక్రమంలో శింగనమల టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణి, అనంతపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్, టిడిపి నాయకులు జెఎల్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపుదాం

గార్లదిన్నె : ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కల్లూరు లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా వెళ్లిపోయాయన్నారు. నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలకు విదేశీ విద్యను చదువుకొనుటకు అవకాశం కల్పిస్తే దానిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వివిధ కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు మంజూరు చేసిందని దీని ద్వారా ఎంతోమంది యువకులకు ఉపాధి దొరికిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే దళితులకు రెండు ఎకరాల భూమిని పంపిణీ చేస్తామన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ల ప్రక్రియను చట్టబద్ధత చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరాసానాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గేటు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఔను వారిద్దరూ కలిసి పోయారు..!

అభిమానులు, కార్యకర్తలు కొంత అసహనాన్ని వ్యక్తం చేసిన నేపథ్యంలో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఎన్నో కష్టాలు, నష్టాలు భరించి పార్టీ పటిష్టత కోసం పని చేస్తూ వచ్చామని దీంతో కొంత అసహనం రావడం సహజమే అని అన్నారు. తమ ఆవేదనను అధినేత నారా చంద్రబాబు నాయుడు గ్రహించారని, టిడిపి అధికారంలోకి రాగానే సముచిత న్యాయం చేస్తామంటూ భరోసా ఇచ్చారని తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేయడానికి తన వంతు సహకారం అందిస్తానంటూ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌కు ప్రభాకర్ చౌదరి హామీ ఇచ్చారు. దీంతో ఇద్దరు కరచాలనం, ఆలింగనం చేసుకుని స్నేహానుభావాన్ని వ్యక్తం చేశారు. దీంతో టిడిపిలో అసమ్మతి రాగానికి తెరపడినట్లు అయింది. రాబోయే రోజుల్లో ప్రచారాన్ని సమిష్టిగా చేద్దామని నేతలు నిర్ణయించారు. దీంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నేతలను పార్టీ బాధ్యతలు అప్పగిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అలాగే అనంతపురం, నంద్యాల, కడప, కర్నూల్, హిందూపురం జిల్లాల జోన్-5 ఎన్నికల నిర్వహణ సమన్వయ బాధ్యతను అప్పగించారు. దీంతో శాంతించిన ప్రభాకర్ చౌదరి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

"ఊరిమర్లు" పుస్తకానికి సడ్లపల్లె కథాపురస్కారం

ప్రజాశక్తి -హిందూపురం

హిందూపురం ప్రాంతంలో కవులను రచయితలను వెలికితీసి, వారిలోని రచనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి 1990 లో తపన సాహితి వేదికను సడ్లపల్లె చిదంబర రెడ్డి ఏర్పాటు చేశారు. స్థానికంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ఈ ప్రాంతపు అస్థిత్వాన్ని కాపాడుతూ స్థానిక ఆచార వ్యవహారాలను, జన జీవన విధానాన్ని అక్షరబద్ధం చేయడానికి తపన సాహితీ వేదిక ఎంతగానో కషి చేస్తోంది.తపన వ్యవస్థాపకులు సడ్లపల్లె చిదంబర రెడ్డి రచయిత లను ప్రోత్సహించడానికి 2024 నుండి "సడ్లపల్లె కథా పురస్కారం "ప్రారంభించారు. ఈ పోటీలకు ఐదు రాష్ట్రాల నుండి 60 పుస్తకాలు వచ్చాయి. న్యాయనిర్ణేతలుగా ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి(అనంతపురం), కె.పి.అశోక్ కుమార్ (సికిందరాబాద్), అట్టాడ అప్పల నాయుడు (శ్రీకాకుళం) వ్యవహరించారు. ఈ పోటీలో కర్నూలుకు చెందిన రచయిత మారుతీ పౌరోహితం రాసిన "ఊరి మర్లు " పుస్తకం పురస్కారానికి ఎంపిక అయింది. ఈ పురస్కారం క్రింద రూ.10 వేల రూపాయల నగదు ప్రశంసా పత్రం ఇస్తారు. ప్రత్యేక ప్రోత్సాహక బహుమతికి గాను బెంగళూరుకు చెందిన తెలుగు రచయిత్రి " ఝాన్సీ పాపుదేశి " రచించిన "దేవుడమ్మ మరో 10 కథలు పుస్తకం ఎంపికైనది. వీరికి రూ.5000 నగదు, ప్రశంసా పత్రం అందజేయనున్నట్టు తపన సాహితీవేదిక వ్యవస్థాపకులు సడ్లపల్లె చిదంబర రెడ్డి తపన సాహితీవేదిక కార్యాలయం లో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అరసం అధ్యక్షులు సిద్దగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఏటిగడ్డ అశ్వర్థ నారాయణ, కార్యదర్శి గంగాధర్ లు పాల్గోన్నారు. పురస్కార ప్రధాన కార్యక్రమం వివరాలు త్వరలో ప్రకటిస్తున్నట్లు వ్యవస్థాపకులు చిదంబర రెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
సోమవారం 15
ఏప్రిల్ 2024

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విస్తృత ప్రచారం

ఆత్మకూరు : అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలోని నందమూరి నగర్, ఎంఎస్.నగర్, పిలిగుండ్ల కాలనీ, బసవతారక నగర్‌లలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, మాజీ ఛైర్మన్ పామిడి వీరా, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

బిజెపి, మిత్రపక్షాలను ఓడించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు

ప్రజాశక్తి-గుంతకల్లు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచేలా విధానాలను అవలంభిస్తున్న బిజెపి, దాని మిత్రపక్షాలను రానున్న ఎన్నికలలో ప్రజలు ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిఐటియు కాలనీలో సిపిఎం ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారాలు చేపట్టినా దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లకుండా తిరోగమనం వైపు తీసుకొచ్చే విధానాలను అవలంభిస్తోందన్నారు. అంతేగాకుండా దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పణంగా అప్పచెబుతోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, కరువు మండలాలకు సహాయక చర్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా తీరని ద్రోహం చేసిందన్నారు. ఈనేపథ్యంలో 30 రోజుల్లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఇండియా కూటమి సహకారంతో ఒక పార్లమెంట్, 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వామపక్ష పార్టీ అభ్యర్థులను పోటీ చేస్తున్నారన్నారు. వారందరినీ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు డి.శ్రీనివాసులు, కార్యదర్శివర్గ సభ్యులు మారుతీప్రసాద్, దాసరి శ్రీనివాసులు, కసాపురం రమేష్, సాకే నాగరాజు, గుత్తి, పామిడి కార్యదర్శులు నిర్మలమ్మ, హనిమిరెడ్డి, మలేష్, తదితరులు పాల్గొన్నారు.

'కూటమి'పై తప్పుడు ప్రచారం

టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి-పామిడి

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరుగుతుందనే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో పామిడి ముస్లిం మైనారిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే మైనారిటీలకు అన్యాయం జరుగుతుందనేది అవాస్తవమన్నారు. ఈ వదంతులను ముస్లిం మైనారిటీ సోదరులు నమ్మవద్దన్నారు. ఎందుకంటే 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా బీజేపీతో పొత్తులో ఉన్నారన్నారు. అప్పుడే మైనార్టీలకు అన్యాయం జరగకపోగా రంజాన్ తోఫా, దుల్హాన్ పథకం, మసీదులకు మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అదే జగన్ అధికారంలోకి వచ్చాక ముస్లిములకు ఒక్క పథకమైనా ఇచ్చారా.. అని ప్రశ్నించారు. కావున అలాంటి వదంతులను నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను గెలిపించి చంద్రబాబును సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్, 14వ వార్డు మాజీ కౌన్సిలర్ తేల్‌బాషా, టిడిపి మైనార్టీ జిల్లా సెక్రటరీ మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు హుస్సేన్‌పీరా, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్షావలి, ఉరవకొండ బాషా, జిలాన్, బద్దా షేక్షావలి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

మతతత్వ పార్టీకి బుద్ధి చెప్పాలి-సీనియర్‌నాయకులు తులసిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శైలజానాథ్


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-నార్పల

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శైలజానాథ్, సీనియర్ నాయకులు తులసిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలిసిన కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి జంట ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజల మధ్య మత చిచ్చుపెట్టే మతతత్వ పార్టీ బిజెపి, ఆ పార్టీతో పొత్తులు పెట్టుకున్న పార్టీలకు ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో స్వేచ్ఛ, సమానత్వం లౌకికతత్వం ఉండి భారతీయులందరూ కుల, మతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం అన్న విధంగా దేశంలో అందరూ కలిసిమెలసి ఉండాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాగా తన హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. తర్వాత అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప, కుళ్లాయప్ప, పూల ప్రసాద్, రామాంజనేయులు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన జగనన్న పాలన : మెట్టు


ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

కుల, మత, వర్గ, ప్రాంతాలను చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జనం మెచ్చిన జగనన్న పాలన అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వసుగుడం, మల్లికతి, నాగలాపురం తిమ్మలాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా సంక్షేమాన్ని ఇంటింటికీ అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అంతేగాకుండా మీకు మంచి జరిగిందని భావిస్తేనే తనకు ఓటు వేయాలని దమ్ముగా అడుగుతున్న ఏకైక నాయకుడు జగన్ అన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్ నాయకత్వాన్ని మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వన్నూరుస్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, బోయ మల్లికార్జున, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, శివలింగ, సురేష్, గోవిందు, నాయకులు జగదీష్, రహంతుల్లా, పులకుర్తి చంద్ర, హనుమంతురెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం అభివృద్ధే లక్ష్యం : అమిలినేని


యాదవ సమ్మేళన సభలో అభివాదం చేస్తున్న అమిలినేని, గుండుమల

ప్రజాశక్తి-కళ్యాణదుర్గంరూరల్

కళ్యాణదుర్గం అభివృద్ధే తన లక్ష్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని సురేంద్రబాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రజా వేదికలో యాదవుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు యాదవులకు పెద్దపీట వేశారని గుర్తు చేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా యాదవులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతోపాటు అనేక పదవులు కట్టబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజ్యసభ, ఎంపీ తదితర స్థానాలకు యాదవులను కట్టబెట్టడం అభినందనీయమన్నారు. కావున యాదవులందరూ టిడిపికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కాగా తనకు అవకాశం కల్పిస్తే జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ నీటిని తేవడంతోపాటు రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



వైసిపి పాలనపై విసుగుతోనే టిడిపిలోకి వలసలు

ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్


పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలనతో విసుగు చెందిన ప్రజలు టిడిపిలోకి వలసల బాట పట్టారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 28వ వార్డులో ఇన్‌ఛార్జి జయమ్మ సమక్షంలో దాదాపు 50కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా జయరామ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు చూస్తే మళ్లీ చంద్రబాబు సిఎం అయితే రాష్ట్ర పరిస్థితి బాగుపడుతుందన్నారు. అంతేగాకుండా ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్ గెలిస్తేనే గుంతకల్లు అభివృద్ధి చెందుతుందని నమ్మి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. అనంతరం గుమ్మనూరు జయరామ్ మాట్లాడుతూ మీరందరు చంద్రబాబును ఆశీర్వదించి సైకిల్ గుర్తుకు ఓటు వేస్తేనే ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి : ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు మద్దతుగా ఆయన సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మలూరు నారాయణ, గుమ్మనూరు మహేంద్ర కలిసి ఆదివారం గుత్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా 22 వార్డులో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు సత్యనారాయణగౌడ్, 9వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి పిల్లెల్లి సుధాకర్‌ను కలిశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. తర్వాత కుంటకట్ట వద్ద ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.రవితేజ, ఎంకె.చౌదరి, పిల్లెల్లి కృష్ణయ్య, నరేంద్రచౌదరి, పి.ప్రభాకర్, అశోక్, కరిడికొండ సూరి, తదితరులు పాల్గొన్నారు.

'వ్యూహం'లో భాగమే రాళ్లదాడి

సిఎంపై దాడి ఘటనపై కాలవ శ్రీనివాసులు


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఎన్నికల ముందు కుట్రలకు తెరలేపడం వ్యూహంలో భాగంగానే సిఎం జగన్‌పై రాళ్లదాడి అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు కోడికత్తి, చిన్నాన్న వివేకానందరెడ్డి హత్య లాంటివి రాజకీయ లబ్ధి కోసం వాడుకున్న నీచ చరిత్ర జగన్మోహన్‌రెడ్డిది అన్నారు. కోడికత్తి డ్రామా ఆడి ప్రజల్లో సానుభూతి సంపాదించారన్నారు. ఫలితంగా దళిత యువకుడు కోడికత్తి శీను దుర్భర జీవితాన్ని గడిపాడన్నారు. ఇప్పుడు ఏ సామాజిక వర్గం వారిని బలి చేస్తాడోనని సందేహం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఐపిసి సెక్షన్లు మరిచి వైసిపి సెక్షన్లను అమలు చేస్తున్నారన్నారు. విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటాను ఎన్నికల కమిషన్ తక్షణం సస్పెండ్ చేయాలన్నారు. ముందస్తు వ్యూహంలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి కుట్రలకు తెరలేపారని అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో నిజాయితీ ఉన్న అధికారులతో ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉండే ముఖ్యమంత్రిపై గులకరాయి దాడి జరిగిందని చెబుతుండడం అనుమానం కలుగుతోందన్నారు. గులకరాయ దాడిని చంద్రబాబుపై రుద్దడానికి వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలను తప్పు పట్టారు. జగన్‌పై దాడి జరిగితే ఆయనకే సానుభూతి వస్తుందిగానీ, చంద్రబాబుకు రారాదన్నారు. కావున ఉన్నతాధికారులు స స్పందించి జగన్‌పై దాడి కేసును సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి వస్తే రూ.2లక్షల రైతు రుణమాఫీ

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి


ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలోని లక్ష్మీనరసింహ కాలనీ, డ్రైవర్స్ కాలనీల్లో సిపిఎం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న హామీలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు బిజెపి పార్టీకి తొత్తులుగా మారి స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, సీనప్ప, వెంకటేశులు, కాంగ్రెస్ నాయకులు సోనియా సీనా, ఇంద్రావతి ఓబులేసు,సుధాకర్ రాయంపల్లి చెన్నప్ప, అవినాష్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో వైసిపి ప్రచారం

గుత్తి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైసిపి నాయకులు ఆదివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సిఎస్ఐ చర్చి వద్ద ఎన్నికల ప్రచారం చేపట్టారు. క్రైస్తవులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, డి.హుస్సేన్‌పీరా, బేడల వెంకటరాముడు, వై.సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, గురుప్రసాద్‌యాదవ్, కౌన్సిలర్లు వి.వరద, ఎస్.ఫారూఖ్, వాల్మీకి శివ, రమణ, నజీర్, నరేష్, సర్పంచ్ కె.రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

హిందూపురం రాష్ట్రంలో ఈ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎందుకంటే ఇక్కడి నుంచి పలువురు ఎమ్మెల్యేలుగా పోటీ చేసి గెలుపొందడమే అందకు కారణం. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ఇక్కడి నుంచి పోటీ చేసి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించారు. టిడిపి ఆవిర్భావం తర్వాత హిందూపురం రాజకీయ ముఖచిత్రం మారింది. అప్పటి వరకు కొందరికి మాత్రమే తెలిసిన ఈ ప్రాంతం ఎన్టీఆర్ రాకతో దేశవ్యాప్తంగా తెలిసింది. టిప్పుసుల్తాన్ సైన్యాలను అడ్డుకోవాడానికి గుత్తి రాజులు మురారిరావు, ఆయన తనయుడు హిందూరావు తదితరులు హిందూపురం నుంచే యుద్ధాలు చేశారు. హిందూపురం కేంద్రంగా బ్రిటీష్ పాలకులపై మహాత్మగాంధీ పోరాటం సాగించారు. ఈ ప్రాంతం చారిత్మక, భౌగోళిక నేపథ్యమే కాదు రాజకీయంలోను చైతన్యవంతమైన ప్రాంతం. నీలంసంజీవరెడ్డి, కల్లూరుసుబ్బరావు, నందమూరి తారకరామారావు లాంటి మహానీయులను అందించిన పురిటిగడ్డ ఇది. ప్రధాన పార్టీ నాయకులనే కాదు స్వాతంత్ర అభ్యర్థులను గద్దెనెక్కించిన ఘనత ఈ ప్రాంతానికి చెందుతుంది.

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం.. ప్రముఖుల ప్రాతినిధ్యం..!

నీలం, కల్లూరు, ఎన్టీఆర్ లాంటి అతిరథుల ఎన్నిక
ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్‌ను అందించిన నియోజకవర్గం
టిడిపి ఆవిర్భావం తర్వాత మారిన రాజకీయ ముఖచిత్రం


హిందూపురం మ్యాప్

హిందూరావు పేరుతో హిందూపురం పట్టణం ఏర్పడింది. 1860లో ఇది తాలూకా కేంద్రంగా ఉండేది. కాలక్రమేణా నియోజకవర్గంగా రూపుదాల్చింది. ఈ నియోజకవర్గానికి 1919 నుంచి ఎన్నికలు జరిగినట్లు చరిత్ర చెబుతున్నప్పటికీ దానికి సంబంధించి



ఏలాంటి ఆదారాలు లేవు. 1952 నుంచి మాత్రమే రికార్డులున్నాయి. 1952లో మొట్టమొదటి సారి ఎన్నికలు జరిగినప్పుడు పురం ఓటర్లు 72,606 ఉండేవారు. తొలి సారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్‌రెడ్డి సమీప అభ్యర్థి శ్రీనివాసరెడ్డిపై గెలుపొందారు. 1955లో కల్లూరు సుబ్బరావు, 1962లో స్వతంత్ర్య అభ్యర్థి రామకృష్ణరెడ్డి గెలుపొందారు. 1965లో జరిగిన ఉప ఎన్నికల్లో కల్లూరు సుబ్బరావు గెలిచారు. 1967లో స్వతంత్ర్య అభ్యర్థి అంజనరెడ్డి, 1972లో కాంగ్రెస్ అభ్యర్థి సోమశేఖర్, 1978లో కాంగ్రెస్(ఐ) తరుపున పోటీ చేసిన తిప్పేస్వామి గెలుపొందారు. 1982లో నందమూరి తారకరామరావు టిడిపిని స్థాపించడంతో పురం రాజకీయాలు మారాయి. 1983వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో టిడిపి తరపున పామిశెట్టి రంగనాయకులు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఈయన కాంగ్రెస్ అభ్యర్థి కె.తిపేస్వామిపై 26,855 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 1985లో వచ్చిన మధ్యంతర ఎన్నిల్లో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ హిందూపురం నుంచి పోటీ చేశారు. అప్పటి నుంచి 1994 వరకు మూడు సార్లు ఆయన్ను ఈ ప్రాంత ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించారు. 1994లో ఎన్టీఆర్‌కు పోటీగా కాంగ్రెస్ తరపున జెసి.దివాకర్‌రెడ్డి సోదరుడు జెసి.ప్రభాకర్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎన్టీఆర్ 60,050 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పటికీ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఎన్టీఆరే. ఎన్టీఆర్ మరణాంతరం 1996లో జరిగిన ఉపఎన్నికల్లో ఆయన కుమారుడు నందమూరి హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆర్,లక్ష్మీనారాయణరెడ్డిపై 58,210 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో సిసి.వెంకటరాముడు కాంగ్రెస్ అభ్యర్థి కె.తిప్పేస్వామిపై 38,391 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.



నియోజకవర్గ పునర్విభన తర్వాతా టిడిపికే పట్టం

2004లో నియోజక వర్గ పునర్విభజన జరిగింది. ఆ సమయంలో పరిగి మండలం పెనుకొండ నియోజక వర్గంలో కలిసింది. హిందూపురం నియోజక వర్గంలో హిందూపురం పట్టణం, రూరల్ మండలం, లేపాక్షి, చిలమత్తూరు మండలాలను కలిపి నియోజక వర్గంగా ఏర్పాటు చేశారు. ఆ సమయంలో జరిగిన ఎన్నికల్లో పామిశెట్టి రంగనాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌నిశ్చల్‌పై 7363 మెజార్టీతో గెలిచారు. 2009లో మైనార్టీ అభ్యర్థి అబ్దుల్‌ఘనికి పార్టీ టికెట్టు కేటాయించింది. ఆ సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌నిశ్చల్‌పై 8764 ఓట్లతో ఘనీ గెలిచారు. 2014 ఎన్నికల సమయంలో స్థానిక నాయకుడు నవీన్‌నిశ్చల్ బలమైనా నాయకుడుగా ఉన్నారని స్థానిక నాయకులు ఎవరికి టికెట్టు కేటాయించిన ఓటమి తప్పదని భావించి టిడిపి నందమూరి బాలకృష్ణను బరిలో దించింది. ఈ ఎన్నికల్లో బాలకృష్ణ 16,196 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ అభ్యర్థులు ఇప్పటి వరకు ఓటమి ఎరుగరు.

పార్లమెంట్ స్థానం నుంచి నీలం సంజీవరెడ్డి

హిందూపురం పార్లమెంట్ స్థానానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. 1952వ సంవత్సరంలో లోకసభ నియోజకవర్గంగా ఏర్పడింది. 1967వ సంవత్సరంలో నీలం సంజీవరెడ్డి ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఇప్పటి వరకు 16 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగ్గా 9 సార్లు కాంగ్రెస్, ఒక సారి కాంగ్రెస్ (ఐ), ఒకసారి కెఎమ్‌పిపి, ఐదు సార్లు టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి గోరంట్ల మాధవ్ విజయం సాధించారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా బోయ శాంతమ్మ, టిడిపి అభ్యర్థిగా పార్థసారధి బరిలో నిలిచారు.ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారో అని పురం ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.


హిందూపురం నుంచి ఎన్నికైన ముస్లిం ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-సోమందేపల్లి

పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు మద్దతుగా టిడిపి నాయకులు ఆదివారం స్థానిక వినాయక నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటిం చిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి సవితమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి మాంత్రికుడు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సూర్యనారాయణ, కిష్టప్ప, బేల్దారి చంద్ర, హరికృష్ణ, వడ్డీ సూరి, సోము, వేణు, జక్కా చంద్ర, ప్రభాకర్, నాగరాజు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ ప్రాముఖ్యతపై అవగాహన

కొత్తచెరువు రూరల్ : పర్యావరణ పరిరక్షణ, దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని పర్యావరణ వేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. ఆయన ఆదివారం స్థానిక బిసి కాలనీ హాస్టల్ విద్యార్థులకు పర్యావరణ విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి సహజ వనరుల ప్రాముఖ్యతను తెలిపారు. అడవుల వల్ల ఉపయోగాలు, అగ్నికి ఆహుతవుతున్న అడవులను ఎలా సంరక్షించుకోవాలో వివరించారు. చెట్లను నరకడం వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతుంద న్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటి సంరక్షించడం, ఉన్న చెట్లను కాపాడడం, అడవులను పరిరక్షించడం, తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకోసం విద్యార్థులు నడుం బిగించాలని కోరారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లం సాయి, అనుదీప్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

21న ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి పరీక్ష

పుట్టపర్తి రూరల్ : మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ప్రిన్సిపల్ అమర రమేష్ బాబు తెలిపారు. ఈ నెల 21న జరిగే ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో రాయవచ్చునని తెలిపారు. జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తారని, విద్యార్థులు అర్ధ గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్లను https://cse.ap.gov.in లేదా https://apms.apcfss.in /student Login వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

నేడు జయహో బిసి

తలుపుల : మండలంలోని ఓబుల్‌రెడ్డిపల్లి పంచాయతీలో సోమవారం సాయంత్రం 3:00 గంటలకు జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తామని మండల టిడిపి నాయకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సబకు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ హాజరవుతారని, బిసి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టిడిపిలో పలువురు చేరిక

కదిరి టౌన్ : రూరల్ మండలంలోని మల్లయ్యగారిపల్లి, తండా, కొత్తపల్లికి చెందిన పలువురు నాయకులు ఆదివావరం పట్టణంలోని కందికుంట నివాసంలో టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్టీలకు మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. టిడిపి అభ్యర్థి కందికుంటను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

నేడు ధర్మవరంలో సత్యకుమార్ ప్రచారం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని 1, 2, 3, 4, 5 వార్డుల్లో సోమవారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు కూటమి కార్యాలయ వర్గాలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపాయి. ఎన్నికల ప్రచారం శాంతినగర్ గ్యాస్ గొడౌన్ వద్ద మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ప్రచారంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని వారు కోరారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

జగన్‌పై దాడి పిరికిపంద చర్య

వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బూల్ అహ్మద్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడి పిరికిపంద చర్య అని, ఈ ఘటనను రాష్ట్ర ప్రజలందరూ ఖండిస్తున్నారని వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్‌పై ఎయిర్‌గన్ లాంటి దానితో దాడి చేశారని, ఇది ఆకతాయిలు చేసిన పని కాదని, పక్కా ప్లాన్‌తో చేశారని అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రధానితో సహా రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారన్నారు. ఆ ఘటనలో వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా తీవ్రంగా గాయపడ్డారన్నారు. సమావేశం లో కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు జిలాన్‌బాషా, సాధిక్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఓర్వలేకనే సిఎం జగన్‌పై దాడి

ప్రజాశక్తి-బత్తలపల్లి

రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సిఎం జగన్‌కు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని కుటిల ప్రతిపక్ష పార్టీల నాయకులు దాడికి పాల్పడ్డారని వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, జడ్పిటిసి కోటి సుధ, రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వారు ఆదివారం రాత్రి జడ్పిటిసి కోటి సుధా నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలనేది రాష్ట్ర ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ఇకనైనా హింసా మార్గాన్ని వీడకపోతే రాష్ట్రంలో మీరు కూడా తిరగకుండా జగన్ సైన్యం అడ్డుపడుతుందని హెచ్చరించారు. సమావేశంలో ఎంపిటిసి మెంబర్ కోటి నరేష్ కుమార్,బండి వీరనారప్ప,రాజ వీరారెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



గోరంట్లలో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం ఐటీ ఉద్యోగులు ర్యాలీ

టిడిపి గెలుపు కోసం ఐటి ఉద్యోగుల ర్యాలీ

ప్రజాశక్తి-గోరంట్ల

పెనుకొండ ఎమ్మెల్యే, హిందూపురం ఎంపి అభ్యర్థులు సవితమ్మ, బికె.పార్థసారధి గెలుపు కోసం ఆదివారం బెంగళూరు టిడిపి ఫోరం ఐటి ఉద్యోగులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఎల్‌వి ఫంక్షన్ హాల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగావ కాశాలు రావాలంటే చంద్రబాబు గెలవాలన్నారు. సైకో జగన్ పోవాలి.. చంద్రబాబు రావాలి అని ఐటి ఉద్యోగులు నినాదాలు చేశారు. చంద్రబాబు కియా పరిశ్రమ, ఐటి రంగం విస్తృతంగా ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో అబ్జర్వర్ నరసింహారావు, టౌన్ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, వేణు, శ్రీనివాసులు, జయరామ్, ఐటి ఉద్యోగులు చందూరు బాలాజీ, అశోక్, బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి రాజేంద్ర

ప్రజాశక్తి-ముదిగుబ్బ

రోజు రోజుకూ ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజేంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యాధికారి మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండ తగలకుండా గొడుగు, టోపీ, లేదా రూమాల్, లాంటివి వాడాలని మంచి నీటిలో కొంచెం చెక్కెర కొం చెం ఉప్పు కలిపి ద్రవణం లాగా చేసుకొని తరచూ తాగుతూ ఉండాలని, మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ఎక్కువగా తీసుకోవాలని సాధ్యమైనంత వరకు ఎండలో తిరగకుండా ఉండాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని వీలైనంత త్వరగా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించాలని ఆయన తెలిపారు.

జగన్‌పై దాడి.. వైసిపి కుట్రలో భాగమే

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి -పెనుకొండ

వైసిపికి ఎన్నికల్లో ఓడిపోతామనే భయం పట్టుకుందని, దీంతో ప్రజల సానుభూతి పొందేందుకే డ్రామాలు ఆడుతున్నారని పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ విమర్శించారు. ఆమె ఆదివా రం పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ సిఎం కాన్వాయ్‌లో అంబులెన్స్ ఏమైందని, సిఎం సభల్లోకి ఇతర మీడియాను ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. దాడికి ముందే ప్రీ ప్లాన్డ్‌గా అన్నీ సిద్ధం చేసుకున్నారని, విద్యుత్ సరఫరా తీసేయడం నుంచి రోడ్డుపై ధర్నా వరకూ నాటకాన్ని రక్తి కట్టించారన్నారు. రాష్ట్ర సిఎంగా ఇలాంటి డ్రామాలు అవసరమా అని ప్రశ్నించా రు. జగన్‌పై రాళ్ల దాడి ఘటన ఓ బూటకం అన్నారు. జగన్ ఎన్ని నక్కజిత్తులు పన్నినా ప్రజలు నమ్మరన్నారు. గతంలో కోడికత్తి డ్రామా తో మోసగించారని, వైసిపి డ్రామాలకు ప్రజలు మరోసారి మోసపోర న్నారు. వైసిపి ఇలాంటి చీప్ డ్రామాలు మానుకోవాలన్నారు.

సవితమ్మ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గోరంట్ల



ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి సవితమ్మ

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆదివారం మండలంలోని కమ్మవారిపల్లి, ఎర్రయ్యగారిపల్లి, ఎముకలగుట్టపల్లి, చుండూరువాండ్లపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. సవితమ్మ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. వైసిపి హయాంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. కార్యక్రమంలో ప్రభావతమ్మ, సుధాకర్‌రెడ్డి, అశ్వత్థరెడ్డి, మనిశేఖర్‌రెడ్డి, నరేంద్ర రాయల్, అశోక్, శేఖర్, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ సంతోష్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం

రొద్దం : టిడిపి నాయకులు ఆదివారం మండలంలోని కంచిసముద్రం, ఆర్.లోచర్ల, కొత్తూరు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మ, హిందూపురం ఎంపిగా బికె.పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, చిన్నప్పయ్య, మాధవ నాయుడు, జివిపి నాయుడు, మండల కన్వీనర్ నరహరి, నరసింహులు, హరీష్, బ్రహ్మానందరెడ్డి, అశ్వర్థనారాయణ, రొద్దకాంపల్లి నాగరాజు, నాగరాజు, అంజనప్ప, చిన్న వీరన్న, తురకలా పట్నం శ్రీనివాసులు,మాజీ డీలర్ శ్రీనివాసులు షణ్ముఖ, పుల్లప్ప, సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధికి పాటుపడతా

కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి టౌన్



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కందికుంట

ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రజలను కోరారు. ఆయన ఆదివారం రూరల్ మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ లోని మల్లయ్యగారిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయామని, ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సిఎం జగన్

ప్రజాశక్తి-కదిరి టౌన్



మక్బూల్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న భార్య దిల్షాద్

మహిళా పక్షపాతి అయిన సిఎం జగన్‌ను మరోసారి సిఎంగా చేసుకుందామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ సతీమణి దిల్షాద్ పర్వీన్ ప్రజలను కోరారు. ఆమె ఆదివారం పట్టణంలో ని 14వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పని చేసిం దన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మక్బూల్‌ను, ఎంపిగా శాంతమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గంగాదేవి, హబీబ్‌జాన్, సహదున్నీసా, షేక్ సల్మా, వేముల పర్వీన్, వేముల ఫయాజ్, ఇలాహి, మిలిటరీ ఆంజనేయులు, మాబూబ్ ఖాన్, నౌషాద్ ఖాన్, అమీర్, బాబ్‌జాన్, ఇమ్రాన్, ఆరిఫ్, మౌలా, సమీవుల్లా, బ్రహ్మ పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

దళిత గిరిజన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్ పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అంబేద్కర్ చలువే అని అన్నారు. బలహీన వర్గాలకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు రిజర్వేషన్ల వల్ల ఆ వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ నరసయ్య బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు పట్టు పరిశ్రమల శాఖ అధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : బిఎస్పి ఆధ్వర్యంలో పట్టణంలోని బిఎస్పి కార్యలయంలో, హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూర్,ఎస్ సడ్లపల్లి గ్రామాలలో అంబేద్కర్



అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు



హిందూపురంలో అన్నదానం చేస్తున్న వైసిపి అభ్యర్థి దీపిక

జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, హరికుమార్, రామాంజనేయులు, నాజిమ్ బాష, ఎంఎల్ నారాయణ, సడ్లపల్లి నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, జస్వంత్, నరేష్, మురళి, లోకేష్, అభి, సూర్య, అజయ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, కౌన్సిలర్ చిన్నమ్మ, వైసిపి నాయకులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జివిఎల్ నరసింహులు అన్నారు. అంబేద్కర్ 133 జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా అందరూ అభివృద్ధి చెందాలనేదే అంబేద్కర్ ఆశయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జాన్, రామ్మోహన్, ముస్తాక్ , తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న అపర్ణ రెడ్డి

శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా అపర్ణ ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సతీమణి అపర్ణరెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆమె ఆదివారం రాయలవారిపల్లి, కోయిలగుట్లపల్లి గ్రామంలో వైసిపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైసిపిని గెలిపించాలని కోరారు. ఐదేళ్లుగా చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నోబుల్ పతి వైస్ చైర్మన్ తిప్పన్న. కూడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ కన్వీనర్లు రంగారెడ్డి రాష్ట్రమహిళా కార్యదర్శి సాయిలీల రెడ్డి కవితమ్మ, నాయకులు పాల్గొన్నారు

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని ఎం.కొత్తపల్లి బంగారుబండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులునాయుడు తెలిపారు. ఏటా కేరళ నూతన సంవత్సరం సందర్భంగా శబరిమల అయ్యప్పస్వామి సన్నిధానంలో స్వామివారికి సుప్రభాత సేవ, పుష్పయాగం, పడిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అందులో భాగంగా అయ్యప్పస్వామి సన్నిధానంలో మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారన్నారు.

27న ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-పుట్టపర్తి

కొత్తచెరువులోని హజరత్ మస్తాన్ వలి దర్గాలో ఈ నెల 27వ తేదీ ముస్లిం బాలురకు జామియా మసీదు ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ మేనేజర్ అతావూర్ రహిమాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకూ దర్గా కాంప్లెక్స్‌లో అరటికాయల సత్తార్ సాబ్, నూరుల్లా ఫుట్‌వేర్, టీచర్ కుళ్లాయప్ప షాపుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని తంగేడుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగానిర్వహించారు. పూర్వ విద్యార్థులు తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, జయచంద్రారెడ్డి, రాధమ్మ, కృష్ణమూర్తి, జనార్ధన్, నరేష్, పఠాన్ బాబావుద్దీన్‌ఖాన్, రవికుమార్, సునీత, రెహానా, మధుసూదన్, కరుణాకర్‌రెడ్డిలను సన్మానించారు. అప్పటి విద్యార్థులు మాట్లాడుతూ 19 ఏళ్ల తర్వాత అందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జగన్, అశ్విని, మూర్తి, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని కొత్తపేటలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. గుట్టకిందపల్లికి చెందిన ఖాదర్‌బాషా తన ద్విచక్రవాహనంపై కొత్తపేటకు వస్తుండగా కొత్తపేట సర్కిల్‌కు రాగానే ఎదురుగా మరో ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఖాదర్‌బాషా తీవ్రంగా గాయపడగా స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బిజెపి నుంచి దేశాన్ని రక్షించుకుందాం

ప్రజాశక్తి - కదిరి టౌన్

బీజేపీ నుండి దేశాన్ని రక్షించుకుందామని ఇండియా వేదిక నాయకులు సుబ్బిరెడ్డి, వేమయ్య, షన్వాజ్,జీఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు దేశం ప్రమాద కోరల చిక్కుకుందని, ప్రధాని మోడీ కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఎన్నికల్లో దేశంలో ఇండియా వేదికను, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కె ఎస్ షాన్వాజ్ ను ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. వైసిపి, టిడిపి బిజెపికి కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో ఇండియా వేదిక నాయకులు ఇమ్రాన్, లియాకత్, జివిఎల్ నరసింహులు రాజేంద్రప్రసాద్, బాబ్జాన్, మధు నాయక్, రమణ ,ముస్తాక్, అష్రఫ్ ముబారక్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకునేందుకే అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన అమరవీరులను స్మరించుకోవడం కోసమే అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్ని మాపక సేవల శాఖ జిల్లా అధికారి హేమంత్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి రాష్ట్ర విపత్తుల, అగ్నిమాపక కేంద్రం వద్ద ఆదివారం అమరవీరులకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ అగ్ని మాపక వారోత్సవాలను వారం రోజుల పాటు నిర్వహిస్తామని, ఒక్కో రోజు ఒక్కో ప్రదేశంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలను నివారించడమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అగ్ని మాపక అధికారి ఎన్.నాగరాజు నాయక్, సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి ఎస్ఎండి సయ్యద్, కేంద్రం అధికారి, పుట్టపర్తి అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం జగన్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-బత్తలపల్లి

సిఎం జగన్‌పై విజయవాడలో జరిగిన దాడి హేయమైన చర్య అని, ఇందుకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని వైసిపి నాయకులు బయపరెడ్డి, సర్పంచి గోపాల్, కమతం ఈశ్వరయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జగన్ యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. అంతేకాక పోల్ సర్వేలు సైతం మరోసారి వైసిపిదే అధికారం అని చెబుతుండడంతో ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు కరువైందన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెడుతూ ప్రచారం చేస్తున్నారన్నారు. సిఎం జగన్‌పై దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా పోలీసులు ఊపేక్షించక కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సిఎం జగన్‌కు మరింత భద్రత పెంచి బస్సుయాత్ర పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నరేంద్రరెడ్డి, ప్రతాప్రెడ్డి, నాగభూషణ, ముసలప్ప తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడిని ఖండిస్తూ మానవహారం

పుట్టపర్తి : సిఎం జగన్ విజయవాడలో ప్రచారం నిర్వహిస్తుండగా పథకం ప్రకారం ఆయనపై అల్లరి మూకలు దాడికి పాల్పడ్డారని, వారిని కఠినంగా శిక్షించాలని కొత్తచెరువు మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి కోరారు. అలాగే కొత్త చెరువులోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రచారానికి అనూహ్య స్పందన వస్తుండడంతో జీర్ణించుకోలేక దాడికి పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి ,దాళ్మిల్ సూరి, నాగరాజు, సోమశేఖర్ రెడ్డి, ఆలకుంట మధు, అశోకు, కేశవ, ఎల్లప్ప, బళ్ళారి బాబు, తదితరులు పాల్గొన్నారు.

కుట్ర రాజకీయాలకు కేరాఫ్ జగన్ : కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఎన్నికల లబ్ధి కోసం కుట్ర రాజకీయాలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధహస్తుడని, కుట్ర రాజకీ యాలు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని టిడిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో జగన్ కొత్త తరహా డ్రామాకు తెరలేపారని ఆ డ్రామాలో భాగమే గులకరాయి వేటు అని ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో ప్రజల్లో సానుభూతి పొందడానికి సొంత బాబాయ్‌ని హత్య చేయించి ఆ హత్యను టిడిపి పై నెట్టేసి, రాజకీయంగా జగన్ లబ్ధి పొందాడని ఆరోపించారు. అంతేకాకుండా అంతేకాకుండా విశాఖపట్నం ఎయిర్ పోర్టులో కోడి కత్తి డ్రామా ఆడారని ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండగా గులకరాయి డ్రామా ఆడారని ఆరోపించారు. కుట్ర రాజకీయాలుతో ప్రజల్లో సానుభూతి లబ్ధి పొందడానికి చూస్తున్నారని ప్రజలు వీటిని నమ్మే పరిస్థితిలో లేరన్న విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.

‘వడ్డెర్లను గుర్తించని పార్టీలకు బుద్ధి చెబుదాం’

ప్రజాశక్తి-చిలమత్తూరు

రాష్ట్రంలో 30 లక్షలకు పైగా ఓటర్లు ఉన్న వడ్డెర సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడిస్తామని సామాజిక ఉద్యమ నేత, న్యాయవాది ఎస్ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని బండపల్లి గ్రామంలోని ఆంజనేయులు నివాసంలో ఆదివారం వడ్డెర కులస్తులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆంజనేయులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వడ్డెర కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన టిడిపి, వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. దీంతో వడ్డెర కులస్తులు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీలో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో నాగప్ప, సత్యన్నగారి నారాయణప్ప, సత్యన్నగారి శివప్ప, వెంకటరమణప్ప, చలపతి, వైఎస్ శ్రీనివాసులు, ఆంజనేయులు, హేమంత్, మంజునాథ్, గురప్ప, జగదీష్, సాయినాథ్, అభిలాష్, రాజశేఖర్, మల్లికార్జున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ఎపికి ప్రత్యేక హోదా



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెటి శ్రీధర్

ప్రజాశక్తి-పరిగి

ఎపికి ప్రత్యేక హోదాతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటీ శ్రీధర్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం పరిగిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. స్థానిక బీరలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకంగా ఎపికి ప్రత్యేక హోదా ఇచ్చి తీరుతామని అధిష్టానం హామీ ఇచ్చిందని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించామని తెలిపారు. కావున రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు, మండల అధ్యక్షుడు ఈశ్వరప్ప, శివశంకర్, ఎర్రగుంట మూర్తి, రామాంజనేయులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌పై దాడి హేయం : మంత్రి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-సోమందేపల్లి

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిపై ప్రతిపక్ష పార్టీ వ్యక్తులు దాడి చేయడం హేయమైన చర్య అని మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. సోమందేపల్లిలో ఆదివారం ఆమె మాట్లాడుతూ విజయవాడలో శనివారం రాత్రి సిఎం జగన్ సభకు వచ్చిన జనసందోహాన్ని చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక రాళ్లదాడి చేయించారని, ఇది ప్రజాస్వామ్యంలో చాలా హేయమైన చర్య అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమికి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించి మరోమారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆమె సోమందేపల్లిలో పలువురు ప్రముఖుల కుటుంబాలను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్, ఉప సర్పంచి వేణు, నాయకులు రమాకాంత్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, యుడి.కుళ్లాయప్ప, ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే వైసిపి ధ్యేయం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్



ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న మక్బూల్ అహ్మద్, అత్తార్ చాంద్‌బాషా

ప్రజాశక్తి- కదిరి అర్బన్

ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే సిఎం జగన్ ధ్యేయమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం యర్రదొడ్డి గ్రామ పంచాయతీలోని రాందాస్‌తండా, మీటేనాయక్‌తండా, బోడేనాయక్‌తండా, కొత్తపల్లి, నాగురిపల్లి, రొద్దంవారిపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసిపి పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. సిఎం జగన్ నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరిచి విప్లవాత్మకమైన మార్పులెన్నో తెచ్చారన్నారు. అదే సంక్షేమం కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగన్‌తోనే సాధ్యమని, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎంపిపి అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి భూక్యా రాధాకృష్ణనాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, లింగాల మధుసూదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమత్తూరు క్రీడాకారుడికి గోల్డ్ మెడల్



డి.వెంకటేష్‌కు నగదు అందజేస్తున్న కోచ్ బాలాజీ

చిలమత్తూరు : గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో వారం రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో అండర్-20 ఎపిఎఫ్ఎ ఛాంపియన్ షిప్ లీగ్‌లో చిలమత్తూరు ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆటగాడు డి.వెంకటేష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ పొందారు. అలాగే జాతీయ స్థాయికి అర్హత పొందినట్లు గోగ్రీన్ వ్యవస్థాపకులు ఫుట్‌బాల్ కోచ్ బాలాజీ తెలిపారు. డి.వెంకటేష్‌ను అసోషియేషన్‌కి చెందిన అనీల్‌కూమార్ ప్రశంశిస్తూ రూ. 5 వేల నగదు అందజేశారు.

జగన్‌పై దాడి పచ్చ మూకల పనే

ధర్నాలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఎంపి అభ్యర్థి శాంతమ్మ



వైసిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, శాంతమ్మ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సిఎం జగన్ యాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పచ్చ ముక్కలు దాడి చేశారని, ఇది నీతిమాలిన చర్య అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. జగన్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం పట్టణంలోని గణేష్ సర్కిల్‌లో ఆయన హిందూపురం ఎంపి శాంతమ్మ, పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చ పార్టీ చేస్తున్న నీతిమాలిన చర్యలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఎంతమంది జతకట్టినా వైసిపి విజయాన్ని ఆపలేరన్నారు. ప్రజలంతా వైసిపి పక్షానే ఉన్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, రూరల్ కన్వీనర్ నర్సారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, తిప్పన్న, నాయకులు మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, సూర్యగౌడ్, మహిళా నాయకురాలు కవిత పాల్గొన్నారు.

నీతిమాలిన చర్య : ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఎంపి అభ్యర్థి శాంతమ్మ

పుట్టపర్తి : సిఎం జగన్‌పై దాడి నీతిమాలిన చర్య అని, ఈ దాడిని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మ పేర్కొన్నారు. వారు ఆదివారం బుక్కపట్నం మండలంలోని కొత్తకోట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజల్లో సిఎం జగన్‌కి వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక దాడికి తెగబడ్డారని పేర్కొన్నారు. రాబోయేది వైసిపి ప్రభుత్వమే అన్నారు. గతంలో పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. టిడిపి నాయకుల మాటలు నమ్మి మోసపోకుండా రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి చేసే జగన్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందామని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచి నాగమణి, పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో నిరసన

రొద్దం : సిఎం జగన్‌పై దాడికి నిరసనగా స్థానిక వైఎస్ఆర్ విగ్రహం ముందు వైసిపి మండల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తిమ్మయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, ధనుంజయ రెడ్డి, రవిశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, టైలర్ మారుతి పాల్గొన్నారు.

సానుభూతి కోసమే రాయి డ్రామా

ఎంపి అభ్యర్థి బికె.పార్థసారథి



పెనుకొండ : సానుభూతి కోసమే సిఎం జగన్ గులకరాయి డ్రామా ఆడుతున్నారని హిందూపురం టిడిపి ఎంపి అభ్యర్థి బికె.పార్థసారథి ఓ ప్రకటనలో విమర్శించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో సిఎం జగన్ ప్రజల కు చెప్పుకోవడానికి ఒక్క మంచి పనీ లేదన్నారు. అనుభవరాహిత్యం, అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ తేలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. రాష్ట్ర పురోగతిని బలి ఇచ్చారన్నారు. అరాచకత్వంతో ఎపిని అగాధంలోకి నెట్టారన్నారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో జగన్ కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. గత ఎన్నికల్లో గొడ్డలి వేటు, కోడికత్తి డ్రామాలు అయిపోయాయని ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారన్నారు. సిఎం జగన్ బస్సు యాత్రకు ప్రజాస్పందన కరువైందని, బస్సు యాత్ర తుస్సు మన్నదని ప్రజా వ్యతిరేకత అర్థమై ఈ సానుభూతి నాటకం ఆడారాన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఎన్నికల్లో గట్టిగా గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి

పుట్టపర్తి అర్బన్ : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైసిపి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో పాటు నాయకులపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక అధికారి అంబులెన్స్ రమేష్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. జగన్‌పై ఎవరో రాయి విసిరితే టిడిపిపై నెపం వేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా స్థానిక గణేష్ సర్కిల్‌లో ఎమ్మెల్యేతో పాటు ఎంపి అభ్యర్థి శాంతమ్మ, నాయకులు రాస్తారోకో, ధర్నా చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏకలవ్యుడు, సేవాలాల్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి-ముదిగుబ్బ

యువత ఏకలవ్యుడు, సేవాలాల్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచించారు. స్థానిక వాసవీ కళ్యాణ మండపం ఆవరణలో ఆదివారం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కుళ్లాయప్పనాయక్, జనరల్ సెక్రటరీ లక్ష్మా నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్లావత్ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు తండాల్లో ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనుల చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తితిదే మెంబర్ అశ్వర్థనాయక్, మేజర్ పంచాయతీ సర్పంచి లక్ష్మీదేవి చంద్రా యుడు, ఎఐబిఎస్ఎస్ మండల అధ్యక్షుడు అంజినాయక్, జెడ్పిటిసి తిరుమల సేవా నాయక్, ఆర్ఎస్ తండా స్టోర్ డీలర్ వినోద్ నాయక్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశం

సోమందేపల్లి : సోమందేపల్లిలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి నివాసంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎపిసిసి ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు పాల్గొని మండల రాజకీయాలపై ఆరా తీశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ప్రాంతీయ పార్టీల వల్ల రాష్ట్రాలు నాశనమైపోతున్నాయని, ప్రతి కుటుంబంపై అప్పుల భారం మోపుతున్నారని దీనికి అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంగాధర్, గోరంట్ల కన్వీనర్ లక్ష్మీనారాయణ, వడ్డీ వెంకటేష్, సంజీవరెడ్డి, రాయప్ప, నరసింహులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో పలువురు చేరిక

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి నియోజకవర్గంలోని వైసిపి ముఖ్య నాయకులు ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, పుట్టపర్తి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె.పార్థసారథి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి లోకేష్ టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో పల్లె రఘునాథరెడ్డితోనే పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకుల్లో రెస్కో మాజీ ఛైర్మన్ లాయర్ రాజశేఖర్, వెంకటేష్, నాగరాజు, బుగ్గపల్లి రామ్మోహన్, తలమర్ల సర్పంచి బిల్లే రత్నం, ఇరగంపల్లి మాజీ సర్పంచి ఆదినారాయణ, నాగేంద్ర, నాగరాజు, తదితరులు 60 కుటుంబాలు టిడిపిలో చేరారు.



హైదరాబాద్‌లో నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు


అనంతపురంలోని గణేనాయక్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కెవిపిఎస్, సిఐటియు నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

బిఆర్. అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తి


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

జయంతి కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్


జెఎన్‌టియులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విసి శ్రీనివాసరావు, సిబ్బంది

ప్రజాశక్తి-ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమ సమాజ నిర్మాత బిఆర్. అంబేద్కర్ అని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్‌తో పాటు నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, జిల్లా వివిధ శాఖ అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ కుల నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడం దేశానికి గర్వకారణమని అన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరి చేతికిచ్చిన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు, ఎస్డీసి ఆనంద్, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డీపీవో ప్రభాకర్ రావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, డిఎంహెచ్ఒ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ రసూల్, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రామసుబ్బారెడ్డి, డివిఇఒ వెంకటరమణ నాయక్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ దేశేనాయక్, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగభూషణం, కలెక్టరేట్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో

అనంతపురం కలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు జయంతి వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణేనాయక్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ డాక్టర్ అంబేద్కర్ అనేక వివక్ష రూపాలను ఎదుర్కొని విజ్ఞానిగా దేశ ఆదర్శ వేత్తగా నిలిచిన మహెూన్నతుడని కొనియాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. 400 స్థానాలు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని బిజెపి నేతలు పలకడం అంబేద్కర్ ఆశయానికి భారత ప్రజల ఆత్మకు తీరని ద్రోహం అన్నారు. నేడు దళితులు, మహిళలు, అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు. కుల నిర్మూలనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రజలు ఎన్నికలను ఉపయోగించుకుని ఈ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, వి.సావిత్రి, వెంకటనారాయణ, ముత్తుజా, జీవా, వెంకటేష్, ప్రసాద్, ఇర్ఫాన్, మనోహర్ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో

టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దాడులు, చివరకు హత్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఏపీలో అంబేద్కర్ కలలు కన్న పాలన రావాలంటే చంద్రబాబు రావాలన్నారు. దళితులకు రక్షణ, వారి అభ్యున్నతి కోసం టీడీపీ పాటుపడుతుందని దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నాగార్జున, లక్ష్మీనరసింహ, చెన్నకేశవులు, టిడిపి నాయకులు వెంకటప్ప, రాయల్ మురళి, లాయర్ ఆదెన్న, బుగ్గయ్య చౌదరి, స్వరూప, కార్పొరేటర్ రాజారావు, వెంకటరమణ, లక్ష్మి నరసింహులు, పోలన్న, హరి, మణికంఠ బాబు, డిష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వర్ప, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.సుబ్బారాయుడు, సీనియర్ నాయకుడు కె.నాగేంద్ర, మండల నాయకులు గంగాధర, వెంకట నాయుడు, బాషా, యుటిఎఫ్ కార్యకర్తలు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.బారతరత్న రాజ్యాంగ నిర్మాత సేవలను వారు కొనియాడారు.

జెవివి ఆధ్వర్యంలో..

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి, కె.వీరరాజు, రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్, శ్రీకాంత్, గాంగేనాయక్, ప్రసాద్, రామకష్ణ, ముత్యాలు, ప్రసాద్ రెడ్డి, నాగేంద్ర, బాబా, లక్ష్మీనారాయణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా నాయకులు జీవరత్నం, అక్కులప్ప, ఎర్రిస్వామి, సిఐటియు జిల్లా నాయకులు రామిరెడ్డి, కెవిపిఎస్ నగర నాయకులు నాగేంద్ర, లక్ష్మీనారాయణ, పుల్లన్న, ఓబులేసు, నాగేంద్ర, రాము, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎఐబిఎస్ఎస్ ఆధ్వర్యంలో..

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజీ నాయక్, బాబు నాయక్, నారాయణనాయక్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో..

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటి చైర్మన్ బిసిఆర్.దాస్, ఎంఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు వైకె.విశ్వనాథ్, జాతీయ నాయకులు కెబి.సామ్రాట్, ఎంఎస్సీ జిల్లా అధ్యక్షులు కదిరప్ప, చంద్రశేఖర్, అమర్నాథ్, స్వతంత్ర కుమారి, ఓబుళమ్మ, శివ, లక్ష్మీనారాయణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో..

స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీయూ) ఆధ్వర్యంలో అంబద్కేర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజినేయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు నాయకులు సుగుమంచి సురేష్, రామన్న, రాజశేఖర్, వన్నూరప్ప, శివలింగమూర్తి, బాబ్జి నాయక్ తదితరులు హాజరై నివాళి అర్పించారు.

అనంతపురం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప రాజనీతజ్ఞుడని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని జెఎన్‌టియు విసి జివిఆర్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జెఎన్‌టియులోని పరిపాలనా భవన్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, జి.వి.సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, కె.బి.చంద్రశేఖర్, ఎం.రామశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రాజు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు నాగభూషణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ అన్నారు. జగన్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం అనంతపురంలోని టవర్‌క్లాక్ సమీపంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జగన్‌పై దాడికి ఖండించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు జగన్‌పై పక్కా ప్రణాళికతోనే దాడి జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

అనంతపురం క్రైం : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో పునరంకితం అవుదామని ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. అంతేగాకుండా దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు అని కొనియాడారు. సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలన, మహిళల సాధికారత కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్.లక్ష్మీనారాయణరెడ్డి, ఆర్.రెడ్డెప్పరెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే ఫోర్టో ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, టీటీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, ఎస్‌డబ్ల్యుటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభామణి మాట్లాడుతూ సామాజిక దురాచారాలను రూపుమాపడానికి అవతరించిన నవయుగ వైతాళికుల్లో మలితరం నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోర్టో జిల్లా ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ఎస్ఎల్‌టిఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.ఆదిశేషయ్య, వేణుగోపాల్, ఎపిఎస్‌పి పిఇఎ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ్, శ్రీనివాసులు, జియుఎస్ జిల్లా అధ్యక్షులు శివయ్య, బిసిటియు జిల్లా అధ్యక్షులు శివమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : ఎపి గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, డిఇ రవిశంకర్, గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు ఎర్రగొండ, అధ్యక్షులు బి.ఎర్నాగప్ప, కార్యదర్శి సుబ్రమణ్యం, రైతుసంఘం నాయకులు కుళ్లాయప్ప, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పుల్లయ్య, డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఆరు కొండన్న, పంచాయతీ వర్కర్ల యూనియన్ నాయకులు నాగేంద్ర, సుధాకర్, లక్ష్మీదేవి, వెంకటమ్మ, మహేష్, మారుతి, రామాంజనేయులు, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు. అలాగే పసలూరు గ్రామంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపి పెద్దన్న, ఎ.ఓబులేసు, దేవా, అశోక్, చింతమాను పోతలయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన క్రాంతిమూర్తి అంబేద్కర్ అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నాయకులు పార్వతి, భాస్కర్, ఆలూరు రమణారెడ్డి, చిన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, వరకూటి కాటమయ్య, వజ్రం గంగరాజు, వెంకటశివారెడ్డి, లక్ష్మీనారాయణ, పూల నారాయణస్వామి, చికెన్ స్వామి, భయపరెడ్డి, చిన్నపరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రకరూరు : ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్ మండలాల్ల సిపిఎం, టిడిపి, వైసిపి, కాంగ్రెస్, వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు సిపిఎం కన్వీనర్ విరుపాక్షి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ, నాయకులు సతీష్,అశోక్, నందు, సిఐటియు నాయకులు సుధాకర్, రంగమ్మ, లాలప్ప, ఓబులేసు, గాంధీ హరిజన హాస్టల్ కమిటీ అధ్యక్షురాలు గోపాల్, పాల్తూరు ఆనందరాజు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని భీమ్ రావు (పైమాల వీధి) లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

బెలుగుప్ప : సిఎం జగన్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం మండల పరిధిలోని గుండ్లపల్లి క్రాస్‌లో వైసిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెద్దన్న, చిన్న మచ్చున్న, త్రిలోకనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, బి.శివలింగప్ప, జి.శ్రీనివాసులు, పురుషోత్తం, రామిరెడ్డి, రమనేపల్లి రమేష్, మారుతీరెడ్డి, వెంకటరెడ్డి, అనిల్, కరుణాకర్, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలోని సర్పంచి సుప్రియ, జడ్పీటీసీ నాగరత్నమ్మ, ఎంపిపి నాగేశ్వరరావు, పలువురు దళిత సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దుర్గం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న ఆర్డీటీ పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి సాకే రామాంజనేయులు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ ఉన్నత చదువులు చదువుకుని దేశానికే రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాకే పెద్దన్న, సాకే నాగేష్, సాకే శ్రీరాములు, సాకే పక్కీరప్ప, ఉమేష్, కిరణ్, పంచాయతీ కార్మికులు ప్రభుదాస్, నారాయణస్వామి, బాలాజీ, శ్రీనివాసులు, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు..

పుట్లూరు : ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల ప్రజా సంఘాల ఐక్యవేదిక సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు డి.పెద్దయ్య, సెక్రటరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ అంటరానితనం, వివక్షపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, రమేష్, ఓబులేసు, పెద్దిరాజు, పవన్, పవన్, డ్రైవర్ ఓబులేసు, నారాయణ, ధన, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అమలదిన్నె ఎస్సీ కాలనీలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, సిపిఎం నాయకులు అమ్మలదిన్నె కుళ్లాయప్ప, ఆంజనేయులు, రామాంజి, పెద్దపప్పూరు నారాయణస్వామి, ఈశ్వరయ్య, జయమ్మ, ఉషా, సుశీల, చక్రమ్మ, కమిటీ సభ్యులు, ఉపాధి, వ్యవసాయ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : జనసేన మండల అధ్యక్షులు తోట ఓబులేసు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ సభలో అనేకమంది సభ్యులు ఉన్నప్పటికీ, రాజ్యాంగ రచనా భారం అంబేద్కర్‌పైనే ఎక్కువగా పడిందన్నారు. అంబేద్కర్‌కు ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండటం, అనేక పుస్తకాలు చదివి ఉండటం, అణగారిన వర్గాల సమస్యలపై లోతైన అవగాహన ఉండటం రాజ్యాంగ రచనకు తోడ్పడ్డాయన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు తోట రామ్మోహన్, సాయిశంకర్, మధుశేఖర్, కిరణ్‌కుమార్, మధు, శీను, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్‌రెడ్డి, బీఎస్పీ జిల్లా ప్రధాన నాయకులు వెంకట, ఎదురూరు ఓబులేసు, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఎం.సి.సుంకన్న, ఎదురూరు మల్లికార్జున, సీనియర్ జర్నలిస్టు కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఓబులేసుయాదవ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చలపతి, ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, కమ్యూనిస్టు నాయకులు కృష్ణ, కొండాపురం రామాంజి, కొండాపురం రాజు, కొట్టాల సూర్యనారాయణ, పీటర్ విజయ్, కొండాపురం మునగల రంగనాయకులు, 4వ వార్డు రవి, కొండాపురం బాలరాజు, కొండాపురం సుధీర్, ఎంఆర్‌పిఎస్ లాలెప్ప, కొండాపురం రవి, మధు, వడ్డే సుధాకర్, ప్రతాప్, జానకిరామ్, శివ, దేవరపల్లి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పలు పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపిపి శ్రీదేవి, సర్పంచి వరలక్ష్మీ, పలు సంఘాల నాయకులు కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. పెద్దవడుగూరుతోపాటు వీరన్నపల్లి, క్రిష్టిపాడు, రావులుడికి, లక్షుంపల్లి, దిమ్మగుడి, మిడుతూరు, విరుపాపురం తదితర గ్రామాల్లో అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

బొమ్మనహాల్ : మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా దర్గాహొన్నూరులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు.

రాయదుర్గం రూరల్ : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని మొలకల్మూరు రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇండియన్ గ్యాస్ కృష్ణ, జనసేన నాయకులు మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా వైసిపి నాయకులు ఆదివారం పట్టణంలోని మొల్కల్మూరు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పాత టవర్ క్లాక్ వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ కృష్ణ, నాయకులు గోవింద్, హరిగోపాల్, పెన్నప్ప, వన్నూరుస్వామి, గోవిందు, తిప్పేస్వామి, మల్లేష్, రాము, హనుమంతు, తిప్పేస్వామి, రాము, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయులు శివ, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఎంపిపి పెద్దన్న, వైసిపి మండల అధ్యక్షుడు మచ్చన్న శివలింగప్ప ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాసులు, రేఖమ్మ, వెంకటరెడ్డి, పురుషోత్తమ, అనిల్, రవినేపల్లి రమేష్, కరుణాకర్, గజేందర్‌రెడ్డి, పాల్గొన్నారు. అలాగే టిడిపి నాయకులు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు రామ్మోహన్‌నాయుడు, దేవప్ప, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు


బుక్కరాయసముద్రంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు








పామిడి, రాయదుర్గం, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాల్లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి- పుట్టపర్తి రూరల్

ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆదివా రం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, మహాజ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త అని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలనే ఉద్దేశంతో ప్రపం చంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్పీ ఎన్.విష్ణు, ఎఆర్ డీఎస్పీ జెడ్.విజయ్‌కుమార్, ఆర్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో.. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భూ పోరాట కమిటీ కన్వీనర్ బ్యాళ్ల అంజి అధ్యక్షతన కోయిలగుట్టపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గంగులప్ప, నాగరాజు, వెంకటేష్, కేశవ, లక్ష్మీ, నరసమ్మ, సరోజమ్మ, మున్నీ బేగం, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు ఆధ్వర్యంలో.. పట్టణంలోని ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోణంకి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎస్‌టియు నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వెంగమనాయుడు, రవిచంద్ర, సంపత్‌కుమార్, కిష్టప్ప, సుధాకర్, వెంకటరమణ, సురేష్, చెన్ననాయక్, సురేష్, సి.కిష్టప్ప, నరసింహమూర్తి, అనిల్‌కుమార్, పి.కిష్టప్ప, శ్రీనివాసులు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం సోమందేపల్లిలోని అంబేద్కర్ సర్కిల్‌లో మంత్రి ఉషశ్రీచరణ్ ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశం కోసం అంబేద్కర్ చేసిన సేవలను ఆమె కొనియాడారు. ఆమెతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో.. సోమందేపల్లిలోని అంబేద్కర్ సర్కిల్‌లో టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటేష్, దండోరా నాయకులు సూర్యనారా యణ, కిష్టప్ప, బేల్దారి చంద్ర, హరికృష్ణ, వడ్డీ సూరి, సోము, వేణు, జక్కా చంద్ర, ప్రభాకర్, నాగరాజు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : సమాజంలో అసమానతలపై పోరాటం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకెళ్దామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమతం రాటమయ్య, పరిశే సుధాకర్, ఫణికుమార్, భీమనేని ప్రసాద్‌నాయుడు, ఎం.రామాంజనేయులు, పురుషోత్తంగౌడ్, నాగూర్‌హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, మారుతిస్వామి, కేశగాళ్ల శీన, అడ్రా మహేశ్, బీబీ, మాధవరెడ్డి, కరెంటు ఆది, సాకే ఓబులేసు, జింకా చంద్రశేఖర్, గుండా పుల్లయ్య పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో.. యుటిఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, నాయకులు రామకృష్ణా నాయక్, ఆంజనేయులు, రామాంజనేయులు, గోపాల్‌రెడ్డి, బాలగొండ్ల శివయ్య, వినయ్‌కుమార్, మల్లేశ్, నాగేంద్రకుమార్, ప్రదీప్‌కుమార్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు, హరిశంకర్, బాలరాజు, నారాయణ స్వామి పాల్గొన్నారు. ఎపి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జూటూరు మహేంద్ర, జిల్లా అధ్యక్షుడు కుణుతూరు వెంకటేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్‌డిఒ కార్యాల యంలో ఆర్‌డిఒ వెంకటశివరామిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ హంపయ్య, ఇతర అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చెన్నేకొత్తపల్లి : చెన్నేకొత్తపల్లిలో అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సొసైటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో నాసప్ప గారి నర్సింహులు, ఎరుకుల ప్రజా పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఎరికల శంకర్, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దామాచపల్లి ఆదినారాయణ,మండల ఎస్సీ యూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ నాయకుడు సాయిప్రసాద్ మండలంలోని మైలేపల్లి అనాథాశ్రమం, మల్లంపల్లి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సాయి అక్కడ ఉన్న నిరాశ్రయులను పలకరిస్తూ వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

నల్లమాడ : స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణంనాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని సక్రమ బాటలో నడిపించే బాధ్యత ప్రజలు ఎన్ను కున్న ప్రభుత్వాలపై ఉందన్నారు. ఆశయ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కుటాలపల్లి మంజునాథరెడ్డి, దుద్దుకుంట హనుమంతరెడ్డి, సంపంగి గంగరాజు, మేడా పురం నరసింహులు, ఎం.రవికుమార్, శ్రీనివాసులు, రవీంద్రనాయక్, విశ్వనాథ్, శంకర్, నారాయణ స్వామి, మధుసూదన్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్, పఠాన్, బాబావలి, జనసేన నాయకులు మహేష్ పాల్గొన్నారు.

పుట్టపర్తి : బుక్కపట్నంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షురాలు యశోదరాయుడు, సర్పంచి నాగలక్ష్మిరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు రాచంరెడ్డి భాస్కర్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, మల్లికార్జున, ఫణీంద్ర, నాగేంద్ర, దాసరి శ్రీనివాసులు, మన్సూర్, భాస్కర్ పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి సిఐటియు, బంజారా నాయ కులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివి.రమణ, శ్రీరాములు, కుళ్లాయప్ప, ఆనంద్, చాంద్‌బాషా, పీట్ల సుధాకర్, బాబన్న, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గౌస్‌లాజమ్, ఒడిసి మండల బంజారా సంఘం అధ్యక్షులు రమణనాయక్, ఉపాధ్యక్షుడు లాల్‌నాయక్, రమేష్, ఉపాధ్యాయులు బా బునాయక్, సుధాకర్‌నాయక్, 108 భాస్కర్‌నాయక్, వెంకట చలమయ్య, నరసింహులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి : టింబక్టివ్ కలెక్టివ్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్థానిక సివైఆర్‌సిలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. సికె పల్లిలోని బాలల సంఘాల పిల్లలు, హాస్టల్ విద్యార్థులు కేక్ కట్ చేశారు. వారం ముందు నుంచి పల్లెల్లోని బాలల సంఘాల పిల్లలకు క్విజ్, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చిగురు సిబ్బంది అడవి రాముడు, వై.రామన్న, అలివేలమ్మ, పోతులయ్య, ఉషారాణి, సురేంద్ర, బాల బాలికలు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది శివరామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేష్, రొద్దం బాబు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోఆర్డినేటర్ శెట్టిపల్లి నరసింహులు, కోశాధికారి రాంపురం రామాంజనేయులు, రాము, ప్రశాంతి,మారుతి, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో.. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి.రమేష్, అధ్యక్షులు ఉపేంద్ర, రవీంద్రనాథ్, కృష్ణానాయక్, ఎం.కె.నబి, కేశప్ప, ఓబిలేసు, నరసింహుడు, ఆది జినేష్, లెక్చరర్ రామన్న, తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో.. పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ సర్కిల్‌లో పట్టణ దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి సభ నిర్వహించారు. విశ్వ విజ్ఞాన్ దివస్ దినంగా జరుపుకుంటున్న సందర్భంగా పట్టభద్రులు ఈ.శ్రావణి, హెచ్.హరీష్, ఎం.రమేష్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, బొక్సంపల్లి రామకృష్ణ, ఎంఈఎఫ్ ఎం.శ్రీనివాసులు. ఈశ్వర్, పోతులయ్య, యల్ఐసి రమణ తదితరులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో టి.రామాంజనేయులు, ఎం.పెద్దన్న, ఎం.సుధాకర్, ఎనుముల రామకృష్ణ, బీరువాల రామాంజనేయులు, నరసింహులు, గౌతమ్ ప్రసాద్, కౌన్సిలర్లు శేషాద్రి, మారుతి, హరిపురం నరసింహులు, హెచ్.నారాయణ, రామాంజి, జి.గోపాల్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో.. పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జి.మదన్‌మోహన్‌రెడ్డి, ఎజిపి ఎం.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బి.అబూబకర్, వైస్ ప్రెసిడెంట్ బి.మోహన్ నాయక్, జనరల్ సెక్రటరీ జి.శరత్ బాబు, జాయింట్ సెక్రటరీ వై.సీ.అశ్వర్థనారాయణ, ఈ.సి మెంబర్లు బి.శ్రీరాములు, విశ్వనాథ్ నాయక్, అడ్వకేట్ పి.సుదర్శన్ రెడ్డి, వి.సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ సహాయకుల అధ్యక్షులు బలుల్ బాషా, నాగరాజు పాల్గొన్నారు.

మడకశిర : అమరాపురం మండలంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ఇంటి వద్ద డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి నవభారత నిర్మాణానికై మన వంతు కృషి చేద్దామని తెలిపారు.

డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో.. దళిత హక్కుల పరిరక్షణ సమితి, జిల్లా రచయితల సంఘం సంయక్త ఆధ్వర్యంలో జాబిలి చాంద్‌బాషా అధ్యక్షతన ఎంఆర్.హనుమంతు ఆధ్వర్యంలో ఉమర్ ఫారూక్‌ఖాన్ నేతృత్వంలో మడకశిర పట్టణంలోని పాత మార్కెట్‌లో బహుజన కవుల జాతర ఘనంగా నిర్వహించారు. ఇందులో 75 మంది కవులు పాల్గొని అంబేద్కరిజంపై కవితలు వినిపించారు. ఎన్నికైన ఐదుగురికి స్మారక సాహితీ పురస్కారాలు అందజేసారు.

పుట్టపర్తి : కొత్తచెరువులో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ, వాల్మీకి సంఘం, ఎంఆర్పీఎస్, మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో లాయర్ గంగాధర్, ఎపిపి నాగేష్, రామాంజనేయులు, శివ, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బెల్లం నజీర్, మోహన్, కష్ణకుమారి, ఎల్లప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కదిరప్ప, శివారెడ్డి, బాలకృష్ణ యాదవ్, షామీర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు ఎం.నరసింహులు, కొండయ్య, వై.శ్రీరాములు, ఆంజనేయులునాయక్, గోపాల్‌నాయక్, బాలకృష్ణ నాయక్, వైసిపి మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కొండయ్య, డి.ఆనంద్, టి.నరసింహులు పాల్గొన్నారు

బత్తలపల్లి : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శివశంకర్ నాయక్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ పి.శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. నాలుగు రోడ్ల కూడలిలో మాదిగ దండోరా ధర్మవరం డివిజన్ నాయకులు సాకే లక్ష్మన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కమతం కాటమయ్య, బండల వెంకటేష్, పోట్లమర్రి, ఈదుల ముష్టూరు సర్పంచులు అక్కిం దామోదర్, చెడిపోతుల గోపాల్, కుమ్మర వెంకటరమణ, ఈడిగ కాశప్ప, సాకే గోపాల్, వీఆర్‌ఏ రాజా, వెంకటనారాయణ, గంగన్న పాల్గొన్నారు.

పరిగి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటీ శ్రీధర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు శివశంకర్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అలాగే టిడిపి ఆధ్వర్యంలో, ఎపి ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినప్ప ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊటకూరులో జై భీమ్ పార్టీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

లేపాక్షి : లేపాక్షిలో టిడిపి, వైసిపి నాయకులు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

రొద్దం : స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దమంతూరు, రొప్పాల గ్రామాల్లో జయంతి సభలు నిర్వహించారు. స్థానిక లైబ్రరీలో అధికారి నాగరాజ్ ఆధ్వర్యంలో జయంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ అధికారులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక పాముదుర్తి సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, టిడిపి తుమ్మల మనోహర్, ఎంఆర్‌సి సిబ్బంది, టీచర్లు, పలు సంఘాలు, పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తనకల్లు : తనకల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథులు అనంతపురం జిల్లా ఎపి ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కొమ్ము సంపత్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ సాకే నీలమయ్య, కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి, కొమ్ము విజయభాస్కర్, లాయర్ సివి కృష్ణమూర్తి, ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నారాయణ నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఫౌండర్, ఛైర్మన్, బొడ్డు గోల నారాయణప్ప అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి పాల్యం సుధాకర్ పాల్గొని 1000 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

ధర్మవరం టౌన్ : మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోనుగుంట్ల వర్గీయులు డిష్ రాజు, దుస్సా క్రిష్ణ, రాప్తాటి రాము, నారాయణస్వామియాదవ్, నబిరసూల్, రహీం, అరవిందరెడ్డి, బోడగల గిరిధర్, చిలకం సూర్యనారాయణరెడ్డి, గంధమనేని నారాయణస్వామి పాల్గొన్నారు.

పుట్టపర్తి వైసిపి కార్యాలయంలో..

పుట్టపర్తి క్రైమ్ : వైసిపి పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి శాంతమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, డాక్టర్ బత్తల వెంకటరమణ, ఎస్కేయూ పాలకమండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరప్ప వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో నాయకులు సివి.కృష్ణమూర్తి, కొండకమర్ల సర్పంచి వెంకటరమణ, అన్వర్‌బాషా, రామాంజనేయులు, అడ్వకేట్ టి.భాస్కర్, దొన్నికోట రమణ, నరసింహులు, కొమ్ము శంతన్ కుమార్ పాల్గొన్నారు.

చిలమత్తూరు : సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్, సిపిఐ నాయకులు గోవింద్‌రెడ్డి ఉమ్మడిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గ్రంథాలయ అధికారి మల్లికార్జున గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నందమూరి వసుంధరాదేవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచారానికి వెళ్లారు. వైసిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిఎం జగన్‌పై రాయి దాడిని నిరసిస్తూ కళ్లకు నల్ల బట్టతో గంతులు కట్టుకొని నిరసన తెలిపారు.